




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
జనవరి 10, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# పంచాయితీ కాదు.. పరిష్కారం కావాలి

నీళ్లు కావాలా..? పంచాయతీ కావాలా..? తెలంగాణకు నీళ్లే కావాలి

పక్క రాష్ట్రాలతో సయోధ్యతోనే శాశ్వత పరిష్కారం

కృష్ణా ప్రాజెక్టులకు అడ్డంకులు వద్దు : సీఎం విజ్ఞప్తి

పోర్టు కనెక్టివిటీకి పరస్పర సహకారం అవసరం

తెలంగాణ రైజింగ్ 2047తో సమగ్ర అభివృద్ధి లక్ష్యం



హైదరాబాద్, జనవరి 9 : నదీ జలాల విషయంలో పక్క రాష్ట్రాలతో వివాదాలు కోరుకోవడం లేదని, చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలన్నదే తెలంగాణ ప్రభుత్వ స్పష్టమైన విధానమని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు తెలిపారు. నదీ జలాలపై రాజకీయ ప్రయోజనాలు పొందాలన్న ఆలోచన తమకు లేదని స్పష్టం చేసిన ఆయన, "పంచాయతీలు కావాలా? నీళ్లు కావాలా? అని అడిగితే తెలంగాణ ప్రజలకు కావాల్సింది నీళ్లే" అని వ్యాఖ్యానించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలోని ఈ-సిటీలో ఏర్పాటు చేసిన సుజెన్ మెడికేర్ ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన ముఖ్యమంత్రి, నీటి వివాదాలను న్యాయస్థానాల ముందుకు తీసుకెళ్లడం కన్నా పక్క రాష్ట్రాలు ఒకే టేబుల్‌పై కూర్చొని పరస్పర చర్చల ద్వారా శాశ్వత పరిష్కారం కనుగొనాలని పిలుపునిచ్చారు.దనీటి వివాదాల విషయంలో తెలంగాణ శాశ్వత పరిష్కారాన్ని కోరుకుంటోందని, అభివృద్ధి సాధించాలంటే పక్క రాష్ట్రాల సహకారం, సయోధ్య తప్పనిసరని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన పాలమూరు--రంగారెడ్డి, కల్వకుర్తి, డిండి, ఎస్‌ఎల్‌బీసీ, బీమా, నెట్టెంపాడు వంటి కీలక ప్రాజెక్టులకు అడ్డంకులు సృష్టించరాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టులపై అభ్యంతరాల కారణంగా పర్యావరణ అనుమతులు, కేంద్ర జల కమిషన్

(మిగతా 2వ పేజీలో)



# పోరాడే విద్యార్థులకు అండగా ఉంటాం: కేటీఆర్

కాంగ్రెస్ సర్కార్ తీరు రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా ఉందని విమర్శ

సీరియల్ ల్యాండ్ స్నాచర్స్‌గా పాలకులు మారారని ఆరోపణ

యూనివర్సిటీ భూముల ఆక్రమణను సహించబోమని స్పష్టం

మనూ వర్సిటీ విద్యార్థులతో కేటీఆర్ భేటీ

50 ఎకరాల భూమి అక్రమ స్వాధీనంపై ఆగ్రహం

విద్యార్థుల ఉద్యమాలకు బీఆర్‌ఎస్ అండ

హైదరాబాద్, జనవరి 9 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా ఉందని, సీరియల్ కిల్లర్స్‌లా కాకుండా సీరియల్ ల్యాండ్ స్నాచర్స్‌గా కాంగ్రెస్ పాలకులు మారారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమాల ఫలితంగా, ఎన్నో త్యాగాల మీద ఏర్పడిన యూనివర్సిటీల భూములను రియల్ ఎస్టేట్ అవసరాల కోసం వాడుకోవడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ నందినగర్‌లో ఉన్న తన నివాసంలో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మనూ) విద్యార్థులతో కేటీఆర్ శుక్రవారం సమావేశమయ్యారు. యూనివర్సిటీకి చెందిన సుమారు 50 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా స్వాధీనం చేసుకుంటోందన్న అంశాన్ని విద్యార్థులు ఈ సందర్భంగా ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ నిర్ణయాలతో యూనివర్సిటీ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల వాదనలను పూర్తిగా విన్న కేటీఆర్,

(మిగతా 2వ పేజీలో)

# ఈ నెల 28 నుంచి కేంద్ర బడ్జెట్ సమావేశాలు



రెండు విడతలుగా ఏప్రిల్ 2 వరకు పార్లమెంటు సమావేశాలు కొనసాగింపు

అరుదుగా ఆదివారం రోజున ఫిబ్రవరి 1న బడ్జెట్ సమర్పణ

ద్రౌపది ముర్ము ప్రసంగంతో సభ ప్రారంభం.. షెడ్యూల్ వెల్లడించిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

# ప్రభుత్వ ఉద్యోగులకు రూ.1.02 కోట్ల ప్రమాద బీమా

ప్రజా ప్రభుత్వ కీలక సంక్షమ నిర్ణయం

రెగ్యులర్ ఉద్యోగులందరికీ బీమా వర్తింపు

ప్రముఖ బ్యాంకర్లతో సంప్రదింపులు పూర్తి

5.14 లక్షల ఉద్యోగులకు లబ్ది

ఉద్యోగ కుటుంబాలకు ఆర్థిక భరోసా





11 నెలల చిన్నారికి విషమిచ్చి..

# ఉరేసుకుని తల్లి ఆత్మహత్య

కుటుంబ కలహాలతో తీవ్ర మనస్తాపం..

కళ్లముందే కుమార్తె, మనవడు మృతి

తట్టుకోలేక మృతురాలి తల్లి ఆత్మహత్యాయత్నం

భర్తను అదుపులోకి తీసుకున్న పోలీసులు

# సైబర్ బాధితులకు అండగా సీ-మిత్ర!

ఇంటి నుంచే ఫిర్యాదు, ఎఫ్ఐఆర్ నమోదు సౌకర్యం

హైదరాబాద్ పోలీసుల వినూత్న 'వర్చువల్ హెల్ప్‌డెస్క్'

దేశంలో తొలిసారిగా అమల్లోకి వచ్చిన విధానం

బాధితులకు కాల్ చేసే 'వర్చువల్ పోలీస్ ఆఫీసర్లు'

ఏఐ సాయంతో ఫిర్యాదు డ్రాఫ్ట్ తయారీ

ఎఫ్ఐఆర్ నమోదు శాతం 100కు పెంచడమే లక్ష్యం



హైదరాబాద్: డిజిటల్ యుగంలో సాంకేతిక అభివృద్ధితో పాటు సైబర్ నేరాలు కూడా కొత్త కొత్త రూపాల్లో పెరుగుతున్నాయి. ఓటీపీ మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరింపులు, ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ వంటి నేరాలు సామాన్య ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో

(మిగతా 2వ పేజీలో)



# నిజామాబాద్ ఎమ్మెల్సీ బరిలో మంత్రి అజారుద్దీన్?

కవిత రాజీనామాతో ఖాళీ అయిన స్థానిక సంస్థల స్థానంపై గాంధీభవన్‌లో చర్చ

గవర్నర్ కోటా నియామకంపై సందిగ్ధత.. మంత్రి పదవి కోసం తప్పనిసరి ఎన్నిక

ఏప్రిల్ 31లోగా చట్టసభ సభ్యత్వం పొందాల్సిన అనివార్య పరిస్థితి

# కొల్లూరులో 300 కోట్ల భూమి కబ్జాకు యత్నం

సెక్యూరిటీ గార్డులను కిడ్నాప్ చేసి, కార్మికులను చంపేస్తామని బెదిరింపులు

సర్వే నంబర్ 192లోని 5.12 ఎకరాల భూమిపై కబ్జాదారుల కన్ను

ప్రహరీ కూల్చివేత.. 26 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



కొల్లూరు : సంగారెడ్డి జిల్లా కొల్లూరులో అత్యంత విలువైన భూమిని కబ్జా చేసేందుకు భూ మాఫియా చేసిన భారీ ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. కోకాపేట ప్రాంతంలో భూముల ధరలు రికార్డు స్థాయిలో ఎకరానికి

(మిగతా 2వ పేజీలో)

# గుండెపోటుతో కల్లెట్ల బిక్షపతి మృతి..
# శోకసద్రంలో కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు

### ఆయుర్వేదిక్ యునాని క్లినిక్‌లో గ్రామా ప్రజలకు 32 సంవత్సరాలుగా సేవలు!
### ఆయుర్వేదిక్ యునాని క్లినిక్‌లో స్వీపర్ 450/ జీతంతో కల్లెట్ల బిక్షపతి ప్రస్థానం!






యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆయుర్వేదిక్ యునానిక్ క్లినిక్ లో స్వీపర్ గా కాంటాక్ట్ బేసిక్ తో పనిచేస్తున్న కల్లెట్ల బిక్షపతి (80) గుండెపోటుతో మృతి చెందాడు, ఆయుర్వేదిక్ యునాని క్లినిక్ లో స్వీపర్ గా 32 సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు ఆయుర్వేదిక్ క్లినిక్ వచ్చే వృద్ధులతో మంచి మాటతో వరుసలతో పిలుస్తూ ప్రజల మన్ననలు పొందిన చిరు ఉద్యోగి కల్లెట్ల బిక్షపతి. 1994 సంవత్సరంలో 450/ రూపాయల జీతంతో నిత్యం ఆయుర్వేదిక్ యునాని క్లినిక్ కు వచ్చే వృద్ధులకు ఆసరాగా ఉంటూ నిత్యం గ్రామ ప్రజల ముందుండే కల్లెట్ల బిక్షపతి ఇకలేరు అనే విషయం గ్రామ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. 80 సంవత్సరాల వయసులో కూడా నిత్యం ఆయుర్వేదిక్ యునానిక్ సేవలు ప్రజలకు అందిస్తూ ప్రజల కు చిరు నవ్వు తో సమాధానమిచ్చే మృదుస్వభావి,కల్లెట్ల బిక్షపతి మరణం బాధాకరమని ప్రజల నోట అదే మాట

# కల్లెట్ల బిక్షపతి మరణించడం బాధాకరం

### మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి
### నిత్యం ప్రజల ఆరోగ్యంపై ఆలోచించే వ్యక్తి కల్లెట్ల బిక్షపతి-- సూధం శేఖర్ సాగర్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆయుర్వేదిక్ యునాని క్లినిక్ లో స్వీపర్ గా పనిచేస్తున్న కల్లెట్ల బిక్షపతి గుండెపోటుతో మరణించడం జరిగింది, మరణ వార్త తెలుసుకున్న ప్రముఖులు భారతీయం చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్, మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి, సాగర్ కనెక్షన్ బిల్డర్ సూదం శేఖర్ సాగర్, బీసీ నాయకులు గణం నరసింహ కురుమ, మాజీ పి పి సీనియర్ న్యాయవాది ఆలేటి యాదగిరి సాగర్, సగర సంఘం నాయకులు గొల్లూరి రాములు సాగర్, భగీరథ ఆత్మ గౌరవ భవన్ ట్రస్ట్ మెంబర్, బిఆర్ఎస్ నాయకులు రాసాల వెంకటేష్ సాగర్, తదితరులు మృతుని మృతదేహం పై పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు, అనంతరం వారి కుమారుడు నర్సింగ్ సాగర్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

# 11 నెలల చిన్నారికి విషమిచ్చి.. ఉరేసుకుని తల్లి ఆత్మహత్య

### కుటుంబ కలహాలతో తీవ్ర మనస్తాపం..
### కళ్లముందే కుమార్తె, మనవడు మృతి
### తట్టుకోలేక మృతురాలి తల్లి ఆత్మహత్యాయత్నం
### భర్తను అదుపులోకి తీసుకున్న పోలీసులు



సరూర్‌నగర్, జనవరి 9 : కుటుంబ కలహాలతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ వివాహిత తన 11 నెలల చిన్నారికి విషమిచ్చి, ఆపై తానూ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కళ్లముందే కుమార్తె, మనవడు మృతి చెందడంతో తట్టుకోలేక మృతురాలి తల్లి కూడా అదే ఇంట్లో విషం తీసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. ఆమె పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ హృదయ విదారక ఘటన హైదరాబాద్ సరూర్‌నగర్ పరిధిలోని హస్తినాపురం జడ్పీ రోడ్డులో ఉన్న జయకృష్ణా ఎన్‌క్లేవ్ కాలనీలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా రామన్నపేట్‌కు చెందిన యశ్వంత్‌రెడ్డి (33)కి అదే ప్రాంతానికి చెందిన సుష్మిత (27)తో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. వీరికి అశ్వంత్ నందన్‌రెడ్డి (11 నెలలు) అనే కుమారుడు ఉన్నాడు. యశ్వంత్‌రెడ్డి చార్టెడ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు. వచ్చే నెలలో చిన్నారి పుట్టినరోజు ఉండటంతో ఈ నెల 7న సుష్మిత తల్లి లలిత (50) హస్తినాపురానికి వచ్చింది. అదే రోజు బర్త్‌డే వేడుకలకు సంబంధించిన కొనుగోళ్లు కూడా చేశారు. కొంతకాలంగా దంపతుల మధ్య కుటుంబ సమస్యల కారణంగా తరచూ గొడవలు జరుగుతున్నాయని తెలిసింది. ఈ క్రమంలో చిన్నారి పుట్టినరోజు కార్యక్రమం, దానికి అయ్యే ఖర్చుల విషయంలో గురువారం మరోసారి తీవ్ర స్థాయిలో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ గొడవ అనంతరం యశ్వంత్‌రెడ్డి ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడని పోలీసులు తెలిపారు. తల్లి ఎదుటే భర్త తనను తీవ్రంగా అవమానించాడని భావించిన సుష్మిత తీవ్ర మనస్తాపానికి గురైందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. భర్త వెళ్లిన కొద్దిసేపటికే సుష్మిత బెడ్‌రూమ్‌లోకి వెళ్లి తన కుమారుడికి విషమిచ్చి, ఆపై ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ దృశ్యం చూసిన సుష్మిత తల్లి లలిత తీవ్రంగా కుంగిపోయి విషం తీసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. గురువారం రాత్రి 8 గంటల తర్వాత ఇంటికి తిరిగివచ్చిన యశ్వంత్‌రెడ్డికి భార్య, కుమారుడు మృతదేహాలుగా కనిపించగా.. అత్త అపస్మారక స్థితిలో ఉండటం గమనించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని లలితను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉండగా, తమ కుమార్తె, మనవడి మరణానికి యశ్వంత్‌రెడ్డే కారణమని ఆరోపిస్తూ సుష్మిత పెదనాన్న సంజీవరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆస్తి కోసం సుష్మితను తరచూ వేధించేవాడని, బర్త్‌డే ఖర్చుల కోసం కొంత నగదు ఇచ్చినా ఇంకా డబ్బులు కావాలని డిమాండ్ చేశాడని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. అలాగే, తనకున్న పరిచయాలతో ఇంట్లో ఉన్న సీసీటీవీ ఫుటేజీని యశ్వంత్‌రెడ్డి తారుమారు చేశాడని కూడా కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ వేధింపుల వల్లే సుష్మిత తీవ్ర నిర్ణయం తీసుకుందని వారు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు యశ్వంత్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్టు తెలిపారు.

# డీజీపీ నియామకాన్ని సవాల్ చేస్తూ పిటిషన్.. డిస్మిస్ చేసిన తెలంగాణ హైకోర్టు

### శివధర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట
### 4 వారాల్లో డీజీపీ నియామక ప్రక్రియ పూర్తి చేయాలని యూపీఎస్సీకి ఆదేశం
### ఫిబ్రవరి 5లోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచన
### సుప్రీం మార్గదర్శకాలకు విరుద్ధంగా నియామకం జరిగిందని పిటిషన్ దాఖలు

తెలంగాణ డీజీపీగా బి. శివధర్ రెడ్డి నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఆయనకు తాత్కాలికంగా ఊరట లభించింది. అదే సమయంలో, డీజీపీ నియామక ప్రక్రియను నాలుగు వారాల్లోగా పూర్తి చేయాలని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. సామాజిక కార్యకర్త టి. ధనగోపాల్ రావు ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. 'పూర్తి అదనపు బాధ్యతల'తో డీజీపీని నియమించడం సుప్రీంకోర్టు 'ప్రకాశ్ సింగ్ కేసు'లో ఇచ్చిన మార్గదర్శకాలకు విరుద్ధమని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. శివధర్ రెడ్డి నియామకాన్ని నిలిపివేసి, నిబంధనల ప్రకారం రెగ్యులర్ డీజీపీని నియమించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. గత ఏడాది సెప్టెంబర్ 26న డీజీపీ జితేందర్ పదవీ విరమణ చేయడంతో, 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన శివధర్ రెడ్డికి ప్రభుత్వం డీజీపీగా 'పూర్తి అదనపు బాధ్యతలు' అప్పగించింది. ఈ నియామకంపై గురువారం విచారణ జరిపిన జస్టిస్ పుల్ల కార్తీక్, శుక్రవారం తీర్పును వెలువరించారు. విచారణ సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం 2017 నుంచి డీజీపీ నియామకానికి సంబంధించిన సీనియర్ ఐపీఎస్ అధికారుల జాబితాను పంపలేదని యూపీఎస్సీ కోర్టుకు తెలిపింది. అయితే, తాము పంపిన ప్రతిపాదనలను యూపీఎస్సీ తిప్పి పంపుతోందని అడ్వకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి వాదించారు. వాదనలు విన్న న్యాయస్థానం, డీజీపీ నియామక ప్రక్రియపై ఫిబ్రవరి 5లోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది.



# ప్రజాప్రభుత్వంలో పేదలకు చేయూత

మన మహ్మదాపూర్ గ్రామానికి చెందిన గొబ్బూరి పారిజాత ఔ/ా పరమేశ్ 50,000 రుపాయలు, మండ్ల పద్మ W/O బోయ ఎల్లయ్య 24,000 రూపాయలు, తెలుగు సంగనమోని కృష్ణయ్య 17,500 రుపాయలు, మంజూరు అయినది.మంజూరైన జవీ=ఖీ చెక్కులను ఈ రోజు పాన్ గల్ మండల కేంద్రంలో వనపర్తి జిల్లా గ్రంథలయల సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ గారు,మరియు మండల పార్టీ అధ్యక్షులు మధు సుధన్ రెడ్డి గారు, జు॥గ్రాజ రవి గారు, జు॥ వీస్రా వెంకటేష్ నాయుడు గారు,మాజీ సర్పంచ్ జయరాములు సాగర్ గారు, మరియు రాముయాదవ్ గారు, కలిసి మంజూరైన చెక్కుల ను లబ్ధిదారురాలకి అందజేశారు. మంజూరు చేయించిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి వర్యులు గౌ"శ్రీ జూపల్లి కృష్ణారావు గారికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌ"శ్రీ రేవంత్ రెడ్డి గారికి,మండల పార్టీ మరియు,గ్రామ నాయకులకు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన గ్రామ సర్పంచ్ సుగుణ రాములు గారు,ఉప సర్పంచ్ శ్యామ్ సుందర్ గౌడ్ పాల్గొన్నారు.

# పంచాయితీ కాదు.. పరిష్కారం కావాలి

అనుమతులు ఆలస్యం అవుతున్నాయని, దాంతో రాష్ట్రంపై ఆర్థిక భారం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ ప్రయోజనాలకన్నా ప్రజలు, రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి ప్రధానమని స్పష్టం చేస్తూ, సమస్యల పరిష్కారానికి పరస్పర సహకారం అవసరమని అన్నారు. పోర్టు కనెక్టివిటీ లేని తెలంగాణకు మచిలీపట్నం పోర్టుతో అనుసంధానం ఎంతో కీలకమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ దిశగా 12 లేన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే, రైల్వే కనెక్టివిటీతో సహా అవసరమైన అనుమతులు కోరామని, ఈ కనెక్టివిటీ అభివృద్ధి చెందాలంటే పక్క రాష్ట్రాల సహకారం తప్పనిసరి అని చెప్పారు. అదే విధంగా ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధి చెందాలంటే తెలంగాణ సహకారం అవసరం ఉంటుందని, రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ముందుకు సాగితేనే సమస్యలు పరిష్కారమవుతాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశామని, రాష్ట్రాన్ని CURE, PURE, RARE అనే మూడు విభాగాలుగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఐటీ, ఫార్మా, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, డేటా సెంటర్లు వంటి రంగాల్లో ప్రపంచ నగరాలతో పోటీ పడే స్థాయికి తెలంగాణ చేరుకుందని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలంటే ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. 1995 నుంచి 2025 వరకు మూడు దశాబ్దాల నిరంతర శ్రమ ఫలితంగానే హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడగలుగుతోందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. జర్మన్ సాంకేతిక పరిజ్ఞానంతో దక్షిణ భారతదేశంలోనే ఐవీ ఫ్లూయిడ్స్ తయారీకి సంబంధించిన సుజెన్ మెడికేర్ యూనిట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పోరాడే విద్యార్థులకు అండగా ఉంటాం: కేటీఆర్

యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణంగా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. విద్యాసంస్థల భూములు అమ్ముడుపోవడం లేదా ఇతర ప్రయోజనాల కోసం వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికి, విద్యా వ్యవస్థకు ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమ కాలంలో విద్యార్థులు పోషించిన పాత్రను గుర్తు చేస్తూ, వారి హక్కుల కోసం పోరాటం చేయడం తమ బాధ్యత అని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా భూముల వ్యవహారాల్లో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. యూనివర్సిటీలు, ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ కోణంలో చూడటం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. విద్యా సంస్థలను కాపాడుకోవడానికి అవసరమైతే ఉద్యమాలకూ బీఆర్ఎస్ సిద్ధమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. మనూ యూనివర్సిటీ భూముల అంశంలో విద్యార్థులు చేపట్టే న్యాయ, ప్రజా ఉద్యమాలకు పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని కేటీఆర్ ప్రకటించారు. విద్యార్థుల హక్కులు, యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి కోసం పోరాడే ప్రతి ప్రయత్నానికి బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని మరోసారి హామీ ఇచ్చారు.

## కొల్లూరులో 300 కోట్ల భూమి కబ్జాకు యత్నం..

రూ. 151 కోట్లు పలుకుతుండటంతో, సమీపంలోని కొల్లూరు భూములపై అక్రమార్కుల కన్ను పడింది. గురువారం రాత్రి సుమారు 200 మంది దుండగులు పక్కా ప్రణాళికతో వచ్చి రూ. 300 కోట్ల విలువైన స్థలాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారు. కొల్లూరులోని సర్వే నంబర్ 192లో ఉన్న 5.12 ఎకరాల భూమి వద్దకు రాత్రి 9:30 గంటల సమయంలో చేరుకున్న ముఠా సభ్యులు అర్ధరాత్రి వరకు వీరంగం సృష్టించారు. అక్కడ కాపలాగా ఉన్న సెక్యూరిటీ గార్డులపై దాడి చేసి వారిని బలవంతంగా వాహనంలో ఎక్కించి నార్సింగి వద్ద విడిచిపెట్టారు. అనంతరం రెండు డీసీఎం వ్యాన్లలో తెచ్చిన రేకులు, ఇతర సామగ్రితో కొత్తగా ప్రహరీ నిర్మించేందుకు యత్నించారు. అక్కడే పనిచేస్తున్న దంపతులను ప్రాణాలు తీస్తామని బెదిరించినప్పటికీ వారు భయపడకుండా పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు తెల్లవారుజామున ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. 1999లోనే తాను ఈ భూమిని కొనుగోలు చేశానని, దుండగులు ప్రహరీని కూల్చివేసి కబ్జాకు పాల్పడ్డారని బాధితురాలు మాధవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు స్థానిక సీఐ గణేశ్ పటేల్ తెలిపారు. ప్రస్తుతం 26 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నామని, ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపడుతున్నామని వివరించారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు 1.02 కోట్ల ప్రమాద బీమా

హైదరాబాద్, జనవరి 9 : రాష్ట్రంలోని ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగుల సంక్షేమానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగులందరికీ లిరూ.1.02 కోట్ల ప్రమాద బీమాను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం ఈ మేరకు ఆయన అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగుల భద్రత, కుటుంబాల ఆర్థిక రక్షణే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

# బ్యాంకులు--పోలీసు శాఖల మధ్య సమన్వయం అవసరం: ఎస్పీ అక్షంశ్ యాదవ్ ఐపీఎస్






యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

బ్యాంకుల భద్రత కోసం బ్యాంకులు--పోలీసు శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షంశ్ యాదవ్ ఐపీఎస్ అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని బ్యాంకుల భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయడం లక్ష్యంగా, జిల్లా ఎస్పీ గారి అధ్యక్షతన శుక్రవారం భువనగిరిలో జిల్లా స్థాయి బ్యాంక్ భద్రతా సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో అన్ని జాతీయీకృత బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులు మరియు కో-ఆపరేటివ్ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు. సమావేశంలో బ్యాంకులు ఎదుర్కొంటున్న భద్రతా సవాళ్లు, నగదు లావాదేవీల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాల నివారణపై విస్తృతంగా చర్చించబడింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ బ్యాంకు సిబ్బంది, ఖాతాదారుల భద్రత అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. బ్యాంక్ మేనేజర్లు తప్పకుండా అన్ని బ్యాంక్ బ్రాంచ్‌లు మరియు ఏటీఎంలలో సీసీటీవీ కెమెరాలు పూర్తిగా పనిచేసే విధంగా ఉండాలని సూచించారు. ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, క్యాష్ కౌంటర్లు, స్ట్రాంగ్ రూములు స్పష్టంగా కవర్ కావాలని, అలారం సిస్టమ్‌లు, పానిక్ బటన్‌లు తప్పనిసరిగా ఏర్పాటు చేసి, పనిచేసే స్థితిలో ఉంచాలని చెప్పారు. అబశ్రీశ్రీ బ్యాంకు పనివేళల్లో మరియు నగదు తరలింపు సమయంలో తగిన సంఖ్యలో సెక్యూరిటీ గార్డులను నియమించాలని, అధిక మొత్తంలో నగదు రవాణా చేసే సమయంలో స్థానిక పోలీస్ స్టేషన్‌కు ముందస్తు సమాచారం ఇవ్వాలని సూచించారు. బ్యాంకుల్లో పిరియాడికల్ సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించి, లోపాలను వెంటనే సరిదిద్దాలని, సైబర్ మోసాలు, ఆన్‌లైన్ ఫ్రాడ్‌లపై బ్యాంకు సిబ్బందికి అవగాహన కల్పించి, ఖాతాదారులను కూడా జాగ్రత్తగా ఉండేలా తెలియజేయాలని, సంబంధిత ఎస్.హెచ్.ఓ లు మరియు స్థానిక పోలీసులతో నిరంతర సమన్వయం కొనసాగించాలని, అత్యవసర సంప్రదింపు నంబర్లను బ్యాంకుల్లో స్పష్టంగా ప్రదర్శించాలని చెప్పారుఅలాగే, జిల్లాలోని అన్ని ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని బ్యాంకులను క్రమం తప్పకుండా సందర్శించి భద్రతా పరిస్థితులను పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు

# హలో మాదిగ చలో హైదరాబాద్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 9 ... రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులుగా గెలిచిన మాదిగ సర్పంచులను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సన్మానించనున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న పిలుపుమేరకు ఉస్మానియా యూనివర్సిటీలో ఈనెల21 న రాష్ట్రంలోని మాదిగ సర్పంచులను ఉప్పల్ భగయత్ శిల్పారామం ఫంక్షన్ హాల్ లో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక కార్యక్రమాన్ని పురస్కరించుకొని సన్నహ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ లో భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంత్రులు సీతక్క, దామోదర రాజనర్సింహ, వడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో పాటు రాష్ట్రంలోని మాదిగ ఎమ్మెల్యేలను ఆహ్వానిస్తున్నామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 300డివిజన్ లతో, మూడు కార్పొరేషన్లు ఏర్పాటు కానున్నందున మాదిగల రిజర్వేషన్లు 18 శాతం తప్పకుండా ఇవ్వాలని. 5 శాతం ఉన్నవారు 10 శాతం రిజర్వేషన్లు తీసుకుంటున్నారు. అధికంగా ఉన్న మాదిగలకు మాత్రం 15 శాతం రిజర్వేషన్ మాత్రమే ఉంది. రానున్న గ్రేటర్ ఎన్నికలలో 20 శాతానికి ప్రభుత్వం మాదిగలకు రిజర్వేషన్ కేటాయించాలి. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి ని కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల విజయ్ కుమార్, మాదిగ యువసేన రాష్ట్ర అధ్యక్షులు మంచాల యాదగిరి, ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శాగంటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్రినిటీ పాఠశాల లో ముందస్తు సంక్రాంతి సంబరాలు...

## ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 09

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని త్రినిటీ పాఠశాల ఆధ్వర్యంలో భోగి, సంక్రాంతి ,కనుమ పండుగల ప్రశస్త్యాన్ని తెలియజేయుటకై నృత్య ప్రదర్శన ,నాటకాలతో హరిదాసు గొబ్బెమ్మలు, ముగ్గులు, జంతువుల ప్రదర్శన, బొమ్మలకులు, గోదాదేవి కళ్యాణం ,అష్టలక్ష్ముల వేషధారణ పంట పొలాల ప్రదర్శన నాట్లు వేయుట ,పొలం దున్నుట , కలుపుతీయుట ధాన్యం కోయుట ,నూర్పిడి చేయుట,,తూర్పాల పట్టుట రోకళ్లతో దంచుట ధాన్యం వేరు చేయుట ఇత్యాది ప్రదర్శనలతో, శిశుతరగతుల విద్యార్థినీ విద్యార్థులను ఆశీర్వదిస్తూ ఫల, ధాన్య, పుష్పాలతో ,భోగి పండ్లు పోయుట ,భోగిమంటలను వెలిగించుట కార్యక్రమాలను విద్యార్థినీ విద్యార్థులతో నిర్వర్తించి కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు.ఈ కార్యక్రమాన్ని త్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు కార్యక్రమాన్ని ప్రారంభించి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు,శివరాణి ,మాలిక్ ,శ్రీవాణి ,శ్రీదేవి స్వప్ననీరజ మంజుల,జ్యోతి కొండమ్మ ,లక్ష్మప్రియ ,ప్రీతి లోవకుమారి అంజలి, సుమలత ,చందన,స్వరూప ,భార్గవి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# సంక్రాంతి రద్దీకి ప్రత్యేక ఏర్పాట్లు: జంట నగరాల రైల్వే స్టేషన్లలో దక్షిణ మధ్య రైల్వే చర్యలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్, జనవరి 9:సంక్రాంతి పండుగ సీజన్‌లో జంట నగరాల రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల రద్దీ భారీగా పెరుగుతుందని అంచనా వేసిన దక్షిణ మధ్య రైల్వే, రద్దీని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రయాణికుల సౌకర్యం, భద్రత, సజావైన రాకపోకలే లక్ష్యంగా ఈ ఏర్పాట్లు అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల అవసరాల కోసం 17 బుకింగ్ కౌంటర్లు, 20 ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషీన్లు (ఏటీవీఎం) అందుబాటులోకి తెచ్చారు. అలాగే టికెటింగ్ సేవల కోసం 'రైల్‌వన్ మొబైల్ అప్లికేషన్ వినియోగంపై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నారు. రైల్‌వన్ యాప్ ద్వారా డిజిటల్ చెల్లింపులతో బుక్ చేసుకునే అన్‌రిజర్వ్‌డ్ టిక్కెట్లపై ఇండియన్ రైల్వేస్ 3 శాతం రాయితీ ప్రకటించింది. ఈ రాయితీ 2026 జనవరి 14 నుంచి జూలై 14 వరకు అమల్లో ఉంటుంది. నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడం, ప్రయాణికుల సౌకర్యాన్ని పెంపొందించడమే దీని ఉద్దేశ్యం.పండుగ రోజుల్లో సికింద్రాబాద్ స్టేషన్‌లో రోజుకు సగటున 2.20 లక్షల మంది, లింగంపల్లిలో 50 వేల మంది, చర్లపల్లి స్టేషన్‌లో 35 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తారని అంచనా. ఈ రద్దీని సమర్థంగా నియంత్రించేందుకు సికింద్రాబాద్ స్టేషన్‌లో టీటీఈలు, ఆర్‌పీఎఫ్ సిబ్బందితో కూడిన ప్రత్యేక గ్రౌండ్ ఆపరేషన్స్ బృందాన్ని ఏర్పాటు చేశారు. అన్ని ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద అదనపు సిబ్బందిని మోహరించారు.డివిజనల్ హెడ్‌క్వార్టర్స్‌లో పటిష్టమైన సీసీటీవీ నిఘా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, 24 గంటల పాటు వార్ రూమ్ పనిచేస్తోంది. భద్రత దృష్ట్యా నిర్మాణ ప్రాంతాలను పూర్తిగా బారికేడ్ చేయడంతో పాటు, ప్రయాణికుల సజావైన కదలిక కోసం ప్రవేశ, నిష్క్రమణ వద్ద ఉన్న అడ్డంకులను తొలగించారు.సికింద్రాబాద్ స్టేషన్ పునరాభివృద్ధి పనుల నేపథ్యంలో ప్లాట్‌ఫామ్ నంబర్--1 వైపు పార్కింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేసి, పికప్--డ్రాప్ సౌకర్యాన్ని పరిమితంగా కల్పించారు. భోయిగూడ ప్రవేశ ద్వారం (ప్లాట్‌ఫామ్ నంబర్--10 వైపు) వద్ద యాక్సెస్ కంట్రోల్ సిస్టమ్‌ను తాత్కాలికంగా ఎత్తివేసి ప్రయాణికుల కదలికను వేగవంతం చేశారు. ప్రయాణికులు ప్లాట్‌ఫామ్ నంబర్--10 వద్ద ఉన్న బేస్‌మెంట్ పార్కింగ్‌ను వినియోగించుకోవాలని సూచించారు.అదనంగా, 07-01-2026 నుంచి 20-01-2026 వరకు హైటెక్ సిటీ స్టేషన్‌లో 16 రైళ్లకు, చర్లపల్లి స్టేషన్‌లో 11 రైళ్లకు అదనపు స్టాపేజీలు కల్పించారు. లింగంపల్లి స్టేషన్ ప్లాట్‌ఫామ్ నంబర్--1 వద్ద బ్యాగేజ్ స్క్రీనింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. రద్దీ సమయాల్లో ప్రయాణికులు ముందుగానే స్టేషన్‌కు చేరుకుని, ప్రత్యామ్నాయ స్టేషన్లలోని స్టాప్ సౌకర్యాలను ఉపయోగించుకోవాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులు సూచించారు.



# చౌటుప్పల్ లో మొదలైన సంక్రాంతి రద్దీ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 09

సంక్రాంతికి వారం రోజుల ముందే నుంచే ఆంధ్రప్రదేశ్ వైపు వాహనాల రద్దీ మొదలైంది. శుక్రవారం రోజున హైదరాబాద్ -విజయవాడ హైవేపై వాహనాల రద్దీ పెరిగింది. చౌటుప్పల్ మండలంలోని హైవేపై భారీ టాపిక్ పెరిగింది. చౌటుప్పల్లో క్రాసింగ్ వద్ద పోలీసులు ఇప్పటికే భారీ గేట్లు ఏర్పాటు చేశారు. చౌటుప్పల్ లోని తంగడపల్లి రోడ్డు లో క్రాసింగ్ మూసి వేయడం జరిగింది. ట్రాఫిక్ జామ్ అవుతుండటం తో ప్రజలు,వాహదారులు ఇబ్బంది పడుతున్నారు..



# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు బీహార్ కూలీల మృతి, పలువురికి గాయాలు

మిర్యాలగూడ జనవరి 9:-( వార్త మిర్రర్) నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముగ్గురు మరణించగా ముగ్గురు తీవ్ర గాయాలకు గురయ్యారు. సిమెంట్ మిక్సర్ లారీని ఇటాలియన్ మార్బుల్ లోడ్ తో వెళు _న్న డీసీఎం ఢీకొట్టడంతో డీసీఎంలోని ముగ్గురు కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు వీరంతా బీహార్ కు చెందిన కూలీలుగా గుర్తించారు. మృతి చెందిన వారిలో బీరు బాయ్(30), సంతోష్(30) సూరజ్ (18) ఉన్నారు. సుజిత్ కుమార్, కిషన్, సికిందర్లు తీవ్రంగా గాయపడ్డారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి వస్తున్న లారీని మిర్యాలగూడ టౌన్ లోని ఈదులగూడెం చౌరస్తా వద్ద శంషాబాద్ నుండి గుంటూరుకు వెళు _న్న డీసీఎం ఢీకొట్టింది. ఒన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# ఎస్ఆర్ డీ.జీ. స్కూల్లో సంక్రాంతి సంబరాలు...ముగ్గుల ముచ్చట్లు...



మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్‌లోని, నచికేతన్ తపోవన్ పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులందరూ సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలతో తీర్చిదిద్ది తమ ప్రతిభను చాటుకున్నారు. ఉపాధ్యాయులు సంక్రాంతి పండుగ విశిష్టతను, రైతు ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పండుగ నేపథ్యనికి తగ్గట్టుగా పాఠశాల అంతటా మామిడి తోరణాలు, పూలతో అలంకరించారు. అందరూ కలిసి సంప్రదాయ రీతిలో పొంగలి వండి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. నేటి తరానికి మన సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలియజేయడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.



# అల్లీపూర్ ప్రాథమిక పాఠశాల, ఆయుర్వేద వైద్య శాలను సందర్శించిన సర్పంచ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 9

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ మండల ప్రాథమిక పాఠశాలను సర్పంచ్ ఎంబారి గౌతమీ వెంకటేష్ శుక్రవారం రోజున సందర్శించారు. పాఠశాలలోని మౌలిక సదుపాయాలను, విద్యార్థులకు అందుతున్న బోధనా పద్ధతులను, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సౌకర్యాల మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. అనంతరం ఆయుర్వేద వైద్య శాల ను పరిశీలించి, ఇన్ అవుట్ పేషెంట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఆయుర్వేద ఆయుష్ డాక్టర్ సునీత పాల్గొన్నారు.



# అల్లీపూర్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 9

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. సంబరాలో భాగంగా ముగ్గుల పోటీలు, పతాంగి, బోగిమంటల లో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పొరండ్ల కిరణ్, ఉపాధ్యాయులు వసంత రావు, లక్ష్మ, రతిలాల్, రాజశేఖర్, రజిత, మహేష్, జీవన్రెడ్డి, ఇనంద్, క్రిష్ణప్రసాద్, రసరమ్య, మల్లారెడ్డి లు పాల్గోన్నారు.

# ప్రజా సంక్షమం కోసం ర్యాల అడవయ్య యాదవ్ చేసిన సేవలు గొప్పవి ...ఆదం సంతోష్ కుమార్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 9 ..మెట్టుగూడ మాజీ కార్పొరేటర్, దివంగత అడవయ్య 11వ వర్ధంతి సందర్భంగాసికింద్రాబాద్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ అదం సంతోష్ కుమార్ శుక్రవారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అడవయ్య సేవలను గుర్తుచేసుకుంటూ"ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన గొప్ప నేత" అని కొనియాడారు.అనంతరం వారి స్మృతికి అర్పణగా బీదలకు చీరల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అడగయ్య కుమారులు ర్యాల మహేందర్ యాదవ్, రాజేందర్ యాదవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



# జీడిపల్లి గ్రామంలో మొదటి గ్రామసభ ఏర్పాటు

## - పలు సమస్యల పై పాలక వర్గం తీర్మానం

కల్వకుర్తి జనవరి 9 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామ పంచాయతీలో తొలి గ్రామ సభ శుక్రవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు పలు సమస్యల పై తీర్మానాలను ఆమోదించారు. ఉపసర్పంచ్ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామాభివృద్ధి దిశగా సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేస్తాం

## బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 09

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ సమృద్ధి, అభివృద్ధికి ప్రతీకగా గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని చౌటుప్పల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.చౌటుప్పల్ మున్సిపాలిటీని అభివృద్ధి మార్గంలో తీర్చిదిద్దేందుకు పార్టీ ప్రజాక్షేత్రంలో బలంగా పోరాడుతుందని తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటిని ఎండగడుతూ పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. అభివృద్ధి పనులు చేయడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నా వాటి పరిష్కారానికి సరైన చర్యలు లేకపోవడం ఆందోళన కలిగించే అంశమని తెలిపారు. ఎన్నికల సమయంలో మహిళలకు రూ.2500, పెన్షన్లు, తులం బంగారం, పంట బోనస్ వంటి హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.గ్రామాలను మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేసి ప్రజలపై అధిక పన్నుల భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు సంక్షమ పాలన అందిందని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో తాగునీరు, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వంటి మౌలిక వసతులతో పాటు సంక్షమ పథకాలు అమలు చేశామని వివరించారు. రైతులకు సంక్షమ పథకాలు అందించి 24 గంటలు ఉచిత కరెంట్‌తో ప్రతి పంటకు అండగా నిలిచామని స్పష్టం చేశారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలిచి భారీ మెజారిటీతో చౌటుప్పల్ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులోనూ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు..

## గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి వ్యక్తి మృతి



మిర్యాలగూడ జనవరి 9:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారు మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం సమీపంలో నార్కెట్ పల్లి -అద్దంకి స్టేట్ హై వేపై గుర్తుతెలియని వ్యక్తిని గుంటూరు వైపు వెళ్లే కారు గుర్తు తెలియని కారు శుక్రవారం సాయంత్రం సాయంత్రం 6:30 గంటలకు ఢీ కొట్టింది. వెంటనే చుట్టు పక్కల వారు 108కు ఫోన్ చేసి ఆసుపత్రికి తరలించారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.





## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను

## ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 09చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం 8వ వార్డు లో గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారం తో (15 )లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపాలిటీ కమిషనర్ గుత్తా వెంకట్రాం రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మత్యకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు, మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర్వి నర్సింహా గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, వార్డ్ అధ్యక్షులు పాశం శ్రీనివాస్,లందగిరి యాదయ్య, గ్రామ పెద్దలు,నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు,



## మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం

## రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలి

### అన్యాయం చేయొద్దు బిసి నేత లింగంగౌడ్

మిర్యాలగూడ, జనవరి 9:-( వార్త మిర్రర్)స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలకు వెళతామనడం బీసీలకు అన్యాయం చేయడమేనని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలు నిర్వహించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సర్పంచ్ ఎన్నికల్లో కూడా బీసీలకు అన్యాయం జరిగిందని మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున డబ్బు ప్రభావం ఉంటుశీది కనుక బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తేనే ఎక్కువ మంది కౌన్సిలర్లు, చైర్మన్లు అయ్యే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ బంటు సైదులు ధోనేటి శేఖర్ శ్రీనివాస్ మహేష్ లు పాల్గొన్నారు

## దేవరకొండ పర్వతారావు చెరువులో

# అక్రమంగా మట్టి తరలింపు

**ఎటువంటి అనుమతులు లేకుండా టిప్పర్లతో మట్టి తరలింపు**

**స్పందించని జిల్లా మైనింగ్ శాఖ అధికారులు**

**తమ దృష్టికి రాలేదన్న ఇరిగేషన్ శాఖ ఏఈ**

**గత సంవత్సరంలో అనుమతికి మించి పది రెట్లు మట్టిని తవ్విన దళారి**

**ముడుపుల ముసుగులో అధికారులు**





దేవరకొండ జనవరి 09 వార్త మిర్రర్ ::దేవరకొండ పట్టణంలో పట్టపగలే ఎటువంటి ప్రభుత్వపరమైన అనుమతులు లేకుండా టిప్పర్లతో మూడు రోజులుగా బంక మట్టిని తరలిస్తున్న చోద్యం చూస్తున్న సంబంధిత మైనింగ్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు..దేవరకొండ పట్టణంలోని అందరికీ పరిచయం లేని చెరువు పర్వతారావు.. ఈ చెరువులో గత సంవత్సరం జిల్లా మైనింగ్ శాఖ నుండి మట్టిని తవ్వడానికి పలుసార్లు అనుమతులు తీసుకొనీ యదేచ్ఛగా అనుమతులకు మించి ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా అధికారులను వారి చెప్పు చేతుల్లో ఉంచుకొని అనుమతులు తీసుకున్న దానికంటే పది రెట్లు ఎక్కువగా మట్టిని తరలించడంలో ఆ ముసుగు మనిషి తీరే వేరు...ప్రస్తుతం గత సంవత్సరం అనుమతి తీసుకొని మట్టిని తరలించడంతోపాటు అనుమతులు కూడా అప్పటి వరకే ఉంటాయన్న సంగతి తెలిసి కూడా ఆ అనుమతులకు వ్యతిరేకంగా గత సంవత్సరం డంపు చేసిన (చెరువులో నిల్వచేసిన బంక మట్టి) గత మూడు రోజులుగా పట్టపగలే సంబంధిత అధికారులు చూస్తుండగానే ఏదేచ్ఛగా టిప్పర్ల ద్వారా మట్టిని ఇటుక బట్టీల దళారులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు..

### ఇరిగేషన్ శాఖ ఏఈ వివరణ

పర్వతారావు చెరువులో డంపు చేసిన మట్టిని తరలిస్తున్నారని సంబంధిత ఇరిగేషన్ శాఖ ఏఈ కి చరవాణి ద్వారా సంప్రదించగా వారు మాట్లాడుతూ ఈ విషయం వారి దృష్టికి ఈ రోజే వచ్చిందంటూ మట్టిని తరలిస్తున్న దళారి పేరు తెలుసు వారిని కూడా అడిగాము వారు డంపు చేసిన మట్టిని మాత్రమే తరలిస్తున్నామని తెలిపారు అంటూ ఏఈ చెప్పడం గమనార్హం.. ఇలా మట్టిని తరలించడం చట్టరీత్యా నేరం కదా వాటికి ఎటువంటి అనుమతులు కనీసం డంపు చేసిన మట్టిని తీసుకెళ్లడానికి అనుమతి పత్రమైన ఇవ్వాల్సి ఉంటుంది అని అడగగా ఆ మట్టి చెరువులోని పరిధికి రాదంటూ ఆ సంబంధిత అధికారి మాటను దాటవేశారు. ఇదే విషయమై ఏఈ ప్రశ్నించగా తరలిస్తున్న మట్టి పూర్తిగా చెరువు పరిధిలోకి ఉంది ఆ మట్టిని ఎలా తరలిస్తున్నారు ఎటువంటి అనుమతులు ఇచ్చారని ప్రశ్నించగా వారు తమకేమీ తెలియదు అంటూ వాటికి ఎటువంటి అనుమతులు లేవంటూ తెలపడం జరిగింది. కనీస అవగాహన లేని సంబంధితాధికారి గత సంవత్సరం తీసుకున్న అనుమతులు ఇచ్చిన అనుమతి తేదీ వరకే వర్తిస్తుందన్న కనీస నిజాన్ని అవగాహన రహితంగా అధికారి చెప్పడం హాస్యాస్పదం..చెరువులోని మట్టిని డంపు చేసి ఏదైతే తరలిస్తున్న ఇరిగేషన్ అధికారి స్పందించి స్పందించినట్లు తమకేమీ తెలియనట్లు మాట్లాడే వైనం ఎవరికి ముట్టాల్సిన ముడుపులు వారికి మూడుతున్నాయన్న అతిశయోక్తి లేక పోలేదు. ఇది ఇలా ఉండగా జిల్లా మైనింగ్ అధికారికి ఫోన్ ద్వారా సంప్రదించగా వాళ్ళు స్పందించకపోవడం ఆశ్చర్యకరమైన విషయం....

### ముడుపులతో అధికారులకు ఆత్మీయ "ధన" లాభం

ఒక సామాన్యుడు ట్రాక్టర్ మట్టి తీసేందుకు ప్రయత్నించినా వెంటనే వాలిపోయే రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖ అధికారులు భారీ స్థాయి హిటాచితో చెరువులో నిల్వచేసిన బంక మట్టి నీ తీసినా ఎందుకు స్పందించడం లేదో మిలియన్ డాలర్ల 'ప్రశ్నగా మిగులుతోంది. మట్టి మాఫియా చెప్తున్నట్లుగా ఇందుకు నిజంగానే అధికారులు, రాజకీయ నాయకులు అండగా నిలిచాడా అన్న అనుమానాలు లేక పోలేదు. ఇలాంటి మట్టి దందాల కారణంగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడటంతో పాటు వాతావరణ సమతుల్యత దెబ్బతిని భారీ వృక్షలు నేలకూలి ఇతర జీవరాసులు కూడా మృత్యువాత పడే ప్రమాదం లేకపో లేదని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు డివిజన్ అధికారులు ఇప్పటికైనా స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటి వారిని ఉపేక్షంచకుండా ప్రభుత్వపరమైన చర్యలు తీసుకొని వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# దేవరకొండలో డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్**

**నేనావత్ అభిలాష్ నాయక్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్**





దేవరకొండ జనవరి 09 వార్త మిర్రర్ దేవరకొండ డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తనయుడు నేనావత్ అభిలాష్ నాయక్ సౌజన్యంతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ వారి సతీమణి జ్యోతి, డీఎస్పీ శ్రీనివాస్ లు హాజరై ఈ క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో ఎమ్మెల్యే పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలనాగ మాట్లాడుతూ దేవరకొండ డివిజన్ పరిధిలో క్రీడాకారుల నైపుణ్యానికి తీయడానికి టోర్నమెంట్ దోహదపడుతుందని క్రీడాకారుల అభివృద్ధికి ఎప్పుడూ అండగా ఉంటానని వారు తెలిపారు. దేవరకొండలో ఇండోర్ ఔట్డోర్ స్టేడియలను నిర్మాణాలకు తీసుకొస్తానని క్రీడాకారులందరికి మరింత క్రీడా స్ఫూర్తితో ఆడాలని అన్నారు. క్రీడల పై మరింత ఆసక్తి పెంచుకొని క్రీడారంగాల్లో మరింత అటువంటి స్థాయికి ఎదగాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి పల్లి నరసింహ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య ఎంఎస్ సిరాజ్ ఖాన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి శ్రీశైలం యాదవ్ వెంకటేష్ గౌడ్ పున్నా వెంకటేష్ శ్రీనివాస్ యాదవ్ రామ్ సింగ్ దేవరకొండ స్పోర్ట్స్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గౌడ్ ఉమా మహేష్, వైయస్ కరుణాకర్ బత్తుల అమర్ రాపోలు నిరంజన్ తాళ్ల సురేష్ శేఖర్ ఆంజనేయులు బొడిగ వెంకటేష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## వివేకానందుడి మాట

## ఏబీవీపీ బాట - హనుమాన్

దేవరకొండ జనవరి 09 వార్త మిర్రర్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి పురస్కరించుకొని స్థానిక కళాశాలలో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యసమితి సభ్యులు హనుమాన్ మాట్లాడుతూ..నేటి యువతకు స్వామి వివేకానంద ఆలోచనలు,సేవ భావం,దేశభక్తి,ఆత్మవిశ్వాసం, ధర్మం,జ్ఞానం ఇవే నూతన భారత నిర్మాణానికి అవసరమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాస్టల్స్ కో-కన్వీనర్ యలమల గోపి,విద్యార్థి నాయకులు రాకేష్,కైలాష్,రాజేష్,బన్నీ తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు

## విలువైన ఆభరణాలు డబ్బు ఇంట్లో ఉంచకండి

మిర్యాలగూడ జనవరి 9:-( వార్త మిర్రర్) సంక్రాంతి పండుగ సమీపిస్తున్న సందర్భంగా వివిధ గ్రామాలలోని ప్రజలు ఇండ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లడం జరుగుతుంది విలువైన ఆభరణాలు వెంట తీసుకు వెళ్లాలని మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ ఎం. లక్ష్మయ్య కోరారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో ఈ మేరకు పోలీసు వాహనంలో మైకులో, అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ గుర్తు తెలియని దొంగలు అపరిచిత వ్యక్తులు గ్రామాలలో సంచరించి దొంగతనాలకు పాల్పడుతున్నారని ఇంట్లో ఎటువంటి విలువైన వస్తువులు ఉంచకుండా వారితో పాటు తీసుకువెళ్లాలన్నారు. డబ్బు బంగారం లాంటి ఆభరణాలను బ్యాంకు లాకరులో భద్రపరచుకొనే విధంగా చూసుకోవాలన్నారు. వీలైనంత మేరకు గ్రామాలలో సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని గ్రామ ప్రజలకు తెలిపారు.